క్లుప్తంగా

రూ.5లక్షల వైఎస్సార్ బీమా చెక్కు పంపిణీ



మృతుడి కుటుంబానికి వైఎస్సార్ బీమా చెక్కును అందజేస్తున్న ఎంపీడీఓ

సత్యవేడు: మండలంలోని ఏఎం పురంలో పిడుగుపడి మృతి చెందిన చెందిన ఎం.బాల కృష్ణయ్య భార్య ఎం.మునెమ్మకు వైఎస్సార్ బీమా కింద రూ.5లక్షల చెక్కును ఎంపీడీఓ చంద్రశేఖర్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కే.సుశీల్‌కుమార్ రెడ్డి, మాస్టర్ స్కూల్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు. మంగళవారం నిర్వహించిన ప్రభుత్వ కార్యక్రమంలో మృతుడి కుటుంబానికి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సంగీత, ఎంపీటీసీ శరవణన్, పార్టీ నాయకుడు కనకరాజు, డిప్యూటీ తహసీల్దార్ రవి చంద్ర, సెక్రటరీ పి.మాధవి తదితరులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు..

సత్యవేడు: మండలంలోని దాసుకుప్పం పంచాయతీలో బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని పార్టీ మండల కన్వీనర్ కే.సుశీల్ కుమార్‌రెడ్డి తెలిపారు.

ప్రమాదకరంగా చెంబేడు కాలువ బ్రిడ్జి



కూలిన బ్రిడ్జి

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): మండలంలో ప్రతిరోజు ఇసుక టిప్పర్లు అధిక లోడుతో వెళ్లడం వల్ల కాగితాలపురం సమీపంలోని చెంబేడు కాలువ బ్రిడ్జ్ కూలిపోయింది. ఇసుక టిప్పర్లు ప్రస్తుతం పూడి గ్రామం లోపల నుంచి శేషమనాయుడు కండ్రిగ మీదుగా వెళ్తున్నాయి. అలాగే ఈ మార్గంలోని శేషమనాయుడు కండ్రిగ వద్ద ఉన్న చెంబేటి కాలువ చిన్న బ్రిడ్జి కూడా ఇదేవిధంగా కూలడానికి సిద్ధంగా ఉంది. ప్రతిరోజు టిప్పర్లు అధిక లోడుతో వెళ్లడం వల్లే బ్రిడ్జిలు ఇలా దెబ్బతిని కూలిపోతునాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని సమీప గ్రామస్తులు కోరుతున్నారు.

వైభవంగా కల్యాణం



నింద్ర: మండలంలోని అత్తూరు గ్రామంలో ద్రౌపదీదేవి సమేత ధర్మరాజుల ఆలయంలో మహాభారత ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయంలో ద్రౌపదీదేవి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఉదయం అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. కల్యాణోత్సవం అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించారు.

ఇంతటి మేలు ఎప్పుడైనా జరిగిందా..?

- ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
- పండుగ వాతావరణంలో జగనన్న సురక్ష శిబిరాలు



పిచ్చాటూరు: పులికుంద్రంలో సర్టిఫికెట్లు పొందిన వారితో ఎమ్మెల్యే ఆదిమూలం

పిచ్చాటూరు: జగనన్న సురక్ష శిబిరాలు గ్రామాల్లో పండుగ వాతావరణంలో జరుగుతున్నాయని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. మంగళవారం సాయంత్రం మండలంలోని పులికుంద్రంలో జగనన్న సురక్ష శిబిరం జరిగింది. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొని ప్రసంగించారు. ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం కింద 11 రకాల సర్టిఫికెట్లను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. దీనివల్ల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా పోయిందన్నారు. ఇంటి వద్దే తమకు కావలసిన సర్టిఫికెట్లకు సంబంధించి వివరాలను వలంటీర్లకు అందించి ఉచితంగా ధ్రువ పత్రాలను పొందవచ్చని పేర్కొన్నారు. ఇంతటి గొప్ప పాలన ఎక్కడైనా.. ఎప్పుడైనా.. చూశారా..? అంటూ ఎమ్మెల్యే ప్రజలను ప్రశ్నించారు. అనంతరం ధ్రువపత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎంపీడీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ పులికుంద్రం సచివాలయ పరిధిలో 457 సర్టిఫికెట్లను పంపిణీ చేశామన్నారు. అప్పలరాజు కండ్రిగకు చెందిన గీత దంపతులకు కల్యాణమస్తు కింద రూ.లక్ష మంజూరు మత్రాన్ని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తహసీల్దారు మధుసూదన్ రావు, జెడ్పీటీసీ సభ్యురాలు విష్ణుప్రియ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈలు మధుసూధన్, దామోదర్ నాయుడు, సర్పంచ్ దిలీప్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

నాగలాపురం మండలంలో..

నాగలాపురం మండలం సురుటుపల్లెలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష క్యాంప్‌లో డ్వామా పీడీ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాస ప్రసాద్ పాల్గొన్నారు. 955 సర్టిఫికెట్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ పద్మజ తెలిపారు. తహసీల్దారు ప్రసన్నకుమార్, సింగిల్ విండో చైర్మన్ అపరంజిరాజు, రైతు సలహా మండలి మండలి చైర్మన్ చిన్నదొరై, సర్పంచ్‌లు మునెమ్మ, కాంతమ్మ, మదన్, సచివాలయ మండల కన్వీనర్ మోహన్ మొదలి, వైఎస్సార్ టీయూసీ నియోజకవర్గ చైర్మన్ ఎస్ఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'కు అనూహ్య స్పందన

సత్యవేడు: రాష్ట్రంలో అర్హులకు వందశాతం పథకాలు, సేవలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'జగనన్న సురక్ష'కు శ్రీకారం చుట్టారని పార్టీ మండల కన్వీనర్ కే.సుశీల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దాసుకుప్పం, అంబాకం సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష శిబిరాలకు అనూహ్య స్పందన లభించింది. దాసుకుప్పంలో 515 మందికి, అంబాకంలో 872 మందికి కుల, ఆదాయ, ఫ్యామిలీ మెంబర్, నివాస సర్టిఫికెట్లతోపాటు బియ్యం కార్డులను తహసీల్దార్ షేక్ జరీనా, ఎంపీడీఓ చంద్రశేఖర్, సర్పంచులు రవి రెడ్డి, సంగీత, ఎంపీటీసీలు బాలయ్య, శరవణన్ అందజేశారు. కార్యక్రమంలో సురుటుపల్లె ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, మాస్టర్ స్కూల్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బొప్పన సోమశేఖర్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు శ్యాం ప్రసాద్ రెడ్డి, ఏఈ రమణకుమార్, డీఈ రవిచంద్ర, సెక్రటరీలు రమణమూర్తి, మాధవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమం

బుచ్చినాయుడుకండ్రిగ: అర్హత ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారికి సైతం లబ్ధి కల్పించడమే జగనన్న సురక్ష ముఖ్యోద్దేశమని ఎంపీడీఓ నరసింహారావు అన్నారు. మంగళవారం జగనన్న సురక్షలో భాగంగా పల్లమాల, నీర్పాకోట గ్రామ సచివాలయాలలో గ్రామసభ నిర్వహించి, సర్టిఫికెట్లను అందజేసి ఆయన మాట్లాడారు. జగనన్న సురక్ష శిబిరం రోజున 11 రకాల ప్రభుత్వ సేవలను సేవా రుసుం లేకుండా ఉచితంగా ప్రజలకు అందజేస్తామని, అలాగే కావాల్సిన ధ్రువ పత్రాలను ఇస్తామన్నారు. దీని నిర్వహణకు మండలంలో రెండు అధికారుల బృందాలు ఏర్పాటు చేశారని, దీనిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు అరణి విద్యానాథరెడ్డి, జొన్నల రమణమ్మ, గ్రామ కార్యదర్శి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

నారాయణవనం: జగనన్న సురక్షను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక ఆహ్వాని తుడు సుదర్శనరెడ్డి, ఎంపీపీ దివాకరరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పాలమంగళం సచివాలయంలో జగనన్న సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. పాలమంగళం నార్త్, సౌత్ పంచాయతీల ప్రజల నుంచి 941 సమస్యల అర్జీలు అందాయి. వాటిలో 513 సమస్యలను పరిష్కరించినట్లు ఎంపీడీవో గుణశేఖర్, తహసీల్దార్ ప్రమీల పేర్కొన్నారు. డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ శిబిరాన్ని తనిఖీ చేసి సూచనలు ఇచ్చారు. జేసీఎస్ కన్వీనర్ కోనేటి బాబు, సర్పంచ్ ప్రేమలత, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బమ్మ, మండల అధికారులు పాల్గొన్నారు.







సత్యవేడు: దాసుకుప్పంలో ధ్రువీకరణ పత్రాలతో అర్హులు, బుచ్చినాయుడుకండ్రిగ: నీర్పాకోటలో..., నారాయణవనం: ధ్రువపత్రాలు అందిస్తున్న ఎంపీపీ

సంక్షేమ సారథికి ఘన స్వాగతం





రేణిగుంట విమానాశ్రయంలో సీఎంకు స్వాగతం పలుకుతున్న బియ్యపు పవిత్రారెడ్డి, బియ్యపు ఆకర్ష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు యాదవ్



జెడ్పీటీసీ మాజీ సభ్యుడు తిరుమలరెడ్డి



సిరాజ్‌బాష

రేణిగుంట: చిత్తూరు విజయా డెయిరీ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రజా సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సీఎం జగన్‌కు అపూర్వ స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి, కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు తిరుమలరెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ సిరాజ్‌బాష, ఏర్పేడు వైస్ ఎంపీపీ జమ్మల శ్రీనివాసులుయాదవ్, రేణిగుంట నాయకులు రసూల్, నగరికృష్ణ, హరిరెడ్డి తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష



ఏర్పేడులో లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న గున్నేరి కిషోర్‌రెడ్డి

ఏర్పేడు: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తోందని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఏర్పేడులో శివ పబ్లిక్ స్కూల్‌లో, పంగూరు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు వివరించారు. అర్హత కలిగి సంక్షేమ పథకాలు అందని వారికి అవసరమైన సర్టిఫికెట్లను జగనన్న సురక్ష ద్వారా ఉచితంగా అందజేస్తున్నామని చెప్పారు. సీఎం జగనన్న అభివృద్ధి కార్యక్రమాలు చేపడతూ మరోవైపు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను ఆయన అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తిరుమలయ్య, వైస్ ఎంపీపీలు జనార్ధన్ రెడ్డి, శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్ధన్, మాజీ ఎంపీటీసీ రమణయ్య యాదవ్, నాయకులు చెంగల్‌రాయులు, గోవర్ధన్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ అధికారి జ్యోతి, ఈఓపీఆర్డీ మురగయ్య, పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వంగవీటి రంగా జయంతి



ఆటోడ్రైవర్లకు యూనిఫాం అందజేస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని పెండ్లిమండపం కూడలి వద్ద మంగళవారం వంగవీటి మోహన రంగా 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి శ్రీకాళహస్తీశ్వరాలయ పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పాలకమండలి మాజీ చైర్మన్ కోలా ఆనంద్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంజూరు మాట్లాడుతూ, వంగవీటి మోహనరంగా చిన్నవయసులోనే పేదల గుండెల్లో చిరస్థాయిలో నిలిచిపోయే వ్యక్తిగా ఎదిగారన్నారు. ఆయన జీవించి ఉంటే కాపు సామాజిక వర్గం నుంచి ముఖ్యమంత్రి అయ్యేవారని పేర్కొన్నారు. ఆయన వర్ధంతి నాటికి శ్రీకాళహస్తిలో వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని డిసెంబరులో ఏర్పాటు చేస్తామన్నారు. అయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్టీలకతీతంగా కాపు సామాజిక వర్గం నాయకులు హాజరయ్యారు. అనంతరం ఆటోడ్రైవర్లకు యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పగడాల రాజు. పూల కృష్ణమూర్తి, ఉప్పు కృష్ణయ్య, స్వర్ణమూర్తి, మందల బాలాజి, ప్రభాకర్ జయశ్యామ్, చింతామణి పాండు, గణేష్, ఉదయ్, రవికుమార్, రాజా, ముత్యాల వెంకటకృష్ణ, చక్రాల మురళి, యతిరాజులు, గరికపాటి రమేష్, చంద్ర, నరసింహులు, యానాది కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

చాతుర్మాస పూజలు ప్రారంభం



మాట్లాడుతున్న విద్యా స్వరూపానందగిరిస్వామి

శ్రీకాళహస్తి: పట్టణంలోని శుకబ్రహ్మాశ్రమంలో మంగళవారం చాతుర్మాస పూజలు ప్రారంభమయ్యాయి. ఈ పూజలను ఆశ్రమ పీఠాధిపతి విద్యా స్వరూపనందగిరిస్వామి ప్రారంభించారు. నెల రోజుల పూజల్లో భాగంగా తొలిరోజు ఉదయం 6 నుంచి 7గంటల వరకు యోగా గురువు మార్కండేయులు ఆధ్వర్యంలో ఉచిత యోగా శిక్షణ, అనంతరం భగవద్గీత పారాయణం నిర్వహించారు. ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఉపనిషత్తులపై సర్వాత్మనందస్వామిజీ ప్రవచనం, 11 నుంచి 12గంటల వరకు భగవద్గీత పారాయణం, సాయంత్రం భగవద్గీతపై ఆశ్రమ పీఠాధిపతి ప్రవచన కార్యక్రమాలు నిర్వహించారు.

108 అంబులెన్స్ సేవలు ప్రారంభం



అంబులెన్స్ సేవలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

పిచ్చాటూరు: నాగలాపురం మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం 108 అంబులెన్స్‌ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సంజీవని లాంటి 108 అంబులెన్స్‌లను మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించారని తెలిపారు. వాటిని చంద్రబాబు హయాంలో నిర్వీర్యం చేసినా, మళ్లీ జగనన్న ప్రభుత్వం పటిష్టం చేసి ప్రతి పీహెచ్‌సీకి ఒక 108 ఉండేలా చేశారన్నారు. 108 సేవలు ఘనత వైఎస్ కుటుంబానికే దక్కిందని ఆయన కొనియాడారు. వైద్యాధికారి రాజేష్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అపరంజి రాజు, రైతు సలహా మండలి మండల చైర్మన్ చిన్నదొరై, వైఎస్సార్ టీయూసీ చైర్మన్ సురేష్, నాయకులు దేశప్ప, తేజ రెడ్డి, దేశన్ తదితరులు పాల్గొన్నారు.



గోవర్ధన్ సేవలు చిరస్మరణీయం



గోవర్ధన్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి కాపు నాయకులు చింతామణి గోవర్ధన్ సేవలు చిరస్మరణీయమని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పట్టణ లారీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు చింతామణి గోవర్ధన్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి చైర్మన్ మాట్లాడుతూ లారీ, ఆటో కార్మికులకు ఏ సమస్య వచ్చినా గోవర్ధన్ అండగా నిలిచేవారన్నారు. కార్యక్రమంలో చింతామణి సతీష్, హేమకుమార్, బైరాజ్, చింతామణి పాండు, చింతామణి యానాది, కాపు సంఘం నాయకులు మోహన్‌రావు, జయగోపాల్, స్వర్ణమూర్తి, మందల బాలాజీ, ప్రభాకర్, బుల్లెట్ జయశ్యామ్, పగడాల రాజు, పాండు, గణేష్, కంతా ఉదయ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం



ఉపాధ్యాయురాలు భువనేశ్వరిని సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు

ఏర్పేడు: మండలంలోని రాజులకండ్రిగ ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు భువనేశ్వరిని స్థానిక నాయకులు, గ్రామస్తులు మంగళవారం ఘనంగా సన్మానించారు. 9 ఏళ్లపాటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహించిన ఆమె ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా మండలంలోని పాతవీరాపురం స్కూల్‌కు బదిలీ అయ్యారు. పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు ఆమె సేవలను కొనియాడారు. అనంతరం శాలువలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. రవి యాదవ్, మణి రాజు, సుకుమార్ రాజు, దక్ష రాజు, హెచ్ఎం శ్రీరాములు పాల్గొన్నారు.

విద్యార్థుల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ



డీఎస్పీ శ్రీనివాసరావు

పుత్తూరు రూరల్: విద్యార్థుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పుత్తూరు డీఎస్పీ వై.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రైవేటు స్కూళ్లు, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల భద్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రతి విద్యార్థి ఇంటి నుంచి బయలు దేరినప్పటి నుంచి తిరిగి ఇళ్లు చేరేంత వరకు బాధ్యత తీసుకోవాల్సి ఉందన్నారు. స్కూల్ బస్సులు, వ్యాన్ల నిర్వహణలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. లేనిపక్షంలో తగిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. బస్సులు, వ్యానుల ఫిట్‌నెస్‌లను ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని సూచించారు. వాహనంలో డ్రైవర్‌తో పాటు అటెండర్ ఒకరు విధిగా ఉండాలని చెప్పారు. డ్రైవర్లు మద్యం తాగి అతివేగంగా వాహనాలను నడపడం జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు పట్టణంలోని ప్రైవేటు విద్యాసంస్థల యాజమానులతో సమావేశమై వివరించినట్లు తెలిపారు.

ధైర్యంగా సమాచారం ఇవ్వండి..

కళాశాలలకు వెళ్లి వచ్చే దారిలో విద్యార్థినులకు సమస్యలు ఉంటే 100 నంబర్‌కు ఫోన్ చేసి చెప్పాలని డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఫిర్యాదు ఇచ్చే వారి పేర్లు, అడ్రస్సులు గోప్యంగా ఉంచుతామన్నారు. మీ ఇళ్ల వద్దకు వచ్చే మహిళా పోలీసు కార్యదర్శులకు మీ సమస్యలను తెలియజేయాలని సూచించారు. మీరు పోలీస్‌స్టేషన్‌కు వచ్చే అవసరం లేకుండానే మీ సమస్య పరిష్కారం అవుతాయన్నారు. మహిళల భద్రతే లక్ష్యంగా ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగిన చర్యలు చేపడుతోందన్నారు. అందుకు అనుగుణంగా మహిళలు సహకరిస్తే నేరాలను అదుపు చేయడం సులభతరం అవుతుందని తెలిపారు.



భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయండి



రైతుల అభిప్రాయాలను తెలుసుకుంటున్న శ్రీనివాసులు

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): మండలంలో జరుగుతున్న వంద అడుగుల క్లస్టర్ రహదారి కోసం భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని భూసేకరణ అధికారి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, సర్వేయర్లు, రైతులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గుమ్మడిగుంట, పొయ్య, గొడమాల రైతులను నుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గొడమాల, పొయ్య గుమ్మడిగుంట గ్రామాల పరిసరాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే కొన్ని పరిశ్రమలు ఏర్పాటు చేసిన విషయం ఆయన గుర్తు చేశారు. పరిశ్రమల అవసరాల రీత్యా రవాణా కోసం ఈ ప్రాంతంలో వంద అడుగుల క్లస్టర్ రహదారి నిర్మించాలని ఏపీఐఐసీ నిర్ణయించిందన్నారు. ఇందుకోసం రైతుల నుంచి భూమి సేకరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం రైతులకు పరిహారం ఇస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎర్రంరెడ్డి సుధీర్‌రెడ్డి, వీఆర్వోలు, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా వినాయకసాగర్

తిరుపతి తుడా: వినాయకసాగర్‌ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తేనున్నట్లు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి తెలిపారు. సాగర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం రాత్రి తనిఖీ చేశారు. పనులను శరవేగంగా పూర్తిచేయాలని గుత్తేదారులను ఆదేశించారు. మున్సిపల్ ఎస్ఈ మోహన్, మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డీఈ విజయ్‌కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు ఆదం రాధాకృష్ణారెడ్డి, బోకం అనిల్ కుమార్ పాల్గొన్నారు.

చెక్ బౌన్స్ కేసులో ఏడాది జైలు శిక్ష

తిరుపతి లీగల్: చెక్‌బౌన్స్ కేసులో తిరుపతి భవానీనగర్‌కు చెందిన బి.గోపినాథ్‌రెడ్డికి ఏడాది జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ తిరుపతి ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి బి.వాణిశ్రీ మంగళవారం తీర్పు చెప్పారు. ఫిర్యాది తరఫు న్యాయవాది ఎంఎస్.మణి తెలిపిన కేసులోని వివరాల మేరకు తిరుపతి భవానీనగర్‌కు చెందిన కె.ప్రసాద్ అనే వ్యక్తి వద్ద గోపినాథ్‌రెడ్డి తన అవసరాల కోసం 2018 ఏప్రిల్‌లో రూ.3లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఆ సొమ్మును చెల్లించే క్రమంలో అతను అదే ఏడాది జూన్‌లో ఓ చెక్‌ను ప్రసాద్‌కు ఇవ్వగా బౌన్స్ అయింది. దీంతో అతను కోర్టులో గోపినాథ్‌రెడ్డిపై చెక్ బౌన్స్ కేసు దాఖలు చేశాడు. నేరం రుజువు కావడంతో జడ్జి నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

